క్లుప్తంగా

అదనపు ఎస్పీకి పరామర్శ



నూతన్ ఫ్లవర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట జిల్లా అదనపు ఎస్పీ నాగేశ్వరరావు సతీమణి నూతన్ ఫ్లవర్ ఇటీవల మరణించగా ఆదివారం హైదరాబాద్‌లో దశదిన కర్మ నిర్వహించారు. అయితే ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఈ కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావును పరామర్శించారు.

26 నుంచి మహాశివరాత్రి వేడుకలు



పర్సాయపల్లిలో ముస్తాబైన ఆలయం

అర్వపల్లి : పర్సాయపల్లి గ్రామ శివారులోని బోడుపై ఉన్న శ్రీభవాని సమేత జంగమేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 26 నుంచి మహాశివరాత్రి వేడుకలు జరగనున్నాయి. బుధవారం దేవాలయంలో భవాని జంగమేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం, 27న ఉత్సవమూర్తుల ఊరేగింపు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

కిష్టయ్య చిత్రపటానికి నివాళి



జాజిరెడ్డిగూడెంలో కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన రిటైర్డు హెచ్‌ఎం, వినియోగదారుల సంఘం రాష్ట్ర నాయకుడు సుతారపు కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆదివారం కిష్టయ్య కుటుంబాన్ని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సామ అభిషేక్‌రెడ్డి, నూక కిరణ్‌యాదవ్, మండల నాయకులు కోమటి సోమయ్య, బింగి కృష్ణమూర్తి, సుతారపు అనిల్, నిద్ర సంపత్, జేరిపోతుల సోమయ్య, నర్సింగ కృష్ణమూర్తి మాదగాని శ్రీను, కిష్టయ్య సతీమణి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నూతనకల్ : నూతనకల్ మండల కేంద్రానికి చెందిన ఇరుగు నర్సమ్మ ఇటీవల మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకుడు చింతలపాటి చిన శ్రీరాములు ఆదివారం పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింత వినయ్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరశురాములు, గంగాధరి లక్ష్మీకాంత్, నవీన్, సూరారపు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం



జలాభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

నూతనకల్ : నూతనకల్ మండల పరిధిలోని వెంకెపల్లి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులు జలబిందెలతో తరలివెళ్లి దేవతామూర్తులకు జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

మునగాల : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా మండలంలో పైలెట్ గ్రామంగా ఎంపికైన తాడువాయిలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య గ్రామంలో పలు ఇళ్ల నిర్మాణాలకు ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాముచాయిక్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, పార్టీ మండల అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు శునకాల ముప్పు

- గ్రామాల్లో గొర్రెల మందలపై పెరుగుతున్న కుక్కల దాడులు
- జాజిరెడ్డిగూడెం మండలంలో 10రోజుల వ్యవధిలోనే దాదాపు 40 జీవాలు మృత్యువాత
- కుక్కలను నివారించాలని అధికారులకు పెంపకందారుల వినతి



జాజిరెడ్డిగూడెంలో మందపై కుక్కల దాడితో చనిపోయిన గొర్రెలు (ఫైల్)



తిమ్మాపురంలో..

అర్వపల్లి : కుక్కలు స్వైరవిహారం చేసి జీవాల మందలపై దాడి చేస్తుండటంతో పెంపకందారులు, కాపరులు బెంబేలెత్తిపోతున్నారు. 10రోజుల వ్యవధిలో వివిధ గ్రామాల్లో కుక్కల దాడుల్లో 50కి పైగానే గొర్రెలు మృతి చెందగా పెంపకందారులు సుమారు రూ.5లక్షలకు పైగా నష్టపోయారు. ప్రతి రోజూ ఏదో ఒక గ్రామంలో కుక్కలు దాడులు చేస్తూ జీవాలను కరిచి చంపివేస్తున్నాయి.

కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి..

జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి నెలకొంది. రోజు రోజుకూ కుక్కలు పెరిగిపోతున్నాయి. గ్రామాల్లో పగటి వేళల్లోనూ కుక్కలు గుంపులు, గుంపులుగా తిరుగుతూ దాడులు చేసి గాయపరుస్తున్నాయి. ఇక రాత్రి అయితే చాలు ఇక వాటి స్వైరవిహారం గురించి తెలిసిందే. జాజిరెడ్డిగూడెంలో వారం రోజుల కిందట మెరుగు దేవయ్య అనే రైతుకు చెందిన జీవాల మందపై రాత్రి వేళ కుక్కలు దాడి చేసి 30గొర్రెలను ఎక్కడికక్కడ చీల్చి చంపివేశాయి. అలాగే 3రోజుల కిందట తిమ్మాపురంలో గునగంటి శ్రీను అనే రైతుకు చెందిన గొర్రెల మందపై రాత్రి వేళ కుక్కలు దాడి చేసి 12గొర్రెలను చంపివేశాయి. ఈ రెండు సంఘటనల్లో ఇంకా 20కి పైగానే గొర్రెలు కుక్కల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్నాయి. అలాగే 4నెలల కిందట పర్సాయపల్లి, అర్వపల్లి, తిమ్మాపురం, అడివెంల, కుంచమర్తి, ఉయ్యాలవాడ, రామన్నగూడెం తదితర గ్రామాల్లో కుక్కలు జీవాల మందలపై దాడి చేసి పెద్ద సంఖ్యలో గొర్రెలు, మేకలను గాయపర్చాయి. ఇప్పటికైనా కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని జీవాల పెంపకందారులు, కాపరులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

రూ.3లక్షలు నష్టపోయా



వారం రోజుల కిందట మా ఇంటి ఆవరణలోని దొడ్డిలో తోలిన గొర్రెల మందపై రాత్రి పూట కుక్కల గుంపు వచ్చి దాడి చేసింది. దీంతో 30 గొర్రెలు తీవ్రంగా గాయపడి చనిపోయాయి. ఈ దాడిలో రూ. 3లక్షల వరకు నష్టపోయా. ఇంకా కొన్ని గొర్రెలకు వైద్యం చేయిస్తున్నాను.

– మెరుగు దేవయ్య, జాజిరెడ్డిగూడెం

కుక్కలను నివారించాలి



మా గ్రామంలో 3రోజుల కిందట ఇంటి ఆవరణలో తోలిన గొర్రెలపై కుక్కలు దాడి చేశాయి. దీంతో 12 గొర్రెలు చనిపోయాయి. మరి కొన్నింటిని తీవ్రంగా గాయపరిచాయి. రూ. 2లక్షల వరకు నష్టపోయా. కుక్కలను నివారించి జీవాలను కాపాడాలి.

– గునగంటి శ్రీను, తిమ్మాపురం

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష



తుంగతుర్తిలోని పరీక్ష కేంద్రంలో హాల్ టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు



అర్వపల్లి : బాలెంలలోని గురుకుల విద్యాలయంలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

తుంగతుర్తి : మండలంలో ఆదివారం జరిగిన గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ప్రవేశ పరీక్షకు తుంగతుర్తిలో మూడు కేంద్రాలు కేటాయించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 515 మందికి గాను 497 మంది, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 231 మందికిగాను 223, తెలంగాణ జనరల్ గురుకుల బాలుర పాఠశాలలో 169 మందికి గాను 164 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

అర్వపల్లి : సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాల కోసం ఆదివారం అర్హత పరీక్షలు నిర్వహించారు. బాలెంలలోని జాజిరెడ్డిగూడెం ఎస్సీ గురుకుల విద్యాలయంలో 421 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 21మంది గైర్హాజరు అయినట్లు ప్రిన్సిపాల్ ఎం. అరుణ తెలిపారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని చెప్పారు.

మార్చి 10 నుంచి సీతారామ బ్రహ్మోత్సవాలు

నాగారం : ఫణిగిరి సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను మార్చి 10వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్చి 14న స్వామివారి కల్యాణం, 16న రథోత్సవం, 18న చక్రస్నానం, 20న దోపోత్సవం(బండ్ల ఊరేగింపు) తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఈఓ వై.శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ అర్చకులు కూరేశం సంతోష్‌శర్మ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జానయ్య జీవితం స్ఫూర్తిదాయకం



చెట్లముకుందాపురంలో అంజనపల్లి జానయ్య స్తూపాన్ని ఆవిష్కరిస్తున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

పెన్‌పహాడ్ : అంజనపల్లి జానయ్య జీవితం స్ఫూర్తిదాయకమని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చెట్లముకుందాపురం గ్రామంలో జానయ్య సంతాప సభలో పాల్గొని మాట్లాడారు. సామాన్య వ్యవసాయ కార్మిక కుటుంబంలో పుట్టిన జానయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారని కొనియాడారు. పార్టీ నిర్ణయాలను, విధానాలను తూచా తప్పకుండా అమలు చేశారని తెలిపారు. పార్టీలో చీలికలు వచ్చినప్పుడు సైతం సీపీఎం వైపు నిలిచి పార్టీని కంటికి రెప్పలా కాపాడిన త్యాగశీలి జానయ్య అన్నారు. అనంతరం ఆయన స్తూపాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ములకలపల్లి రాములు, మట్టిపెల్లి సైదులు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, వట్టపు సైదులు, ముత్యాలు, షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మునగాల సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బి.రాంబాబు, రణపంగ కృష్ణ, మడ్డి అంజిబాబు, కొండమీది రాములు, గుర్రం గోపాల్‌రెడ్డి, బొమ్మిడిరెడ్డి గోపిరెడ్డి, నందిగామ సైదులు, కట్టెల విజయ్‌కుమార్, ధనియాకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సం

కోదాడరూరల్ : పట్టణంలోని శ్రీరంగాపురంలో గల అభయాంజనేయస్వామి ఆలయ 22వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దంపతులు పీటలు మీద కూర్చోగా అర్చకులు స్వామివారి శాంతి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అంతకు ముందు స్వామివారికి పండ్ల రసాలతో అభిషేకాలు జరిపారు. గణపతి పూజ, హనుమాన్ హోం, పూర్ణాహుతి క్రతువును నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు, దాతలు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏర్నేని వెంకటరత్నం బాబు, ఆలయ కమిటీ చైర్మన్ కుర్రి గోపయ్య యాదవ్, ఉపాధ్యక్షులు మల్లు సైదిరెడ్డి, చిత్తలూరి వెంకటేశ్వర్లు, శిరంశెట్టి వెంకటేశ్వర్లు, వంగవీటి శ్రీనివాసరావు, కందుల కోటేశ్వరరావు, చిత్తలూరి శివయ్య, మల్లు నాగిరెడ్డి, వనపర్తి రామయ్య, జగన్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత



నాగారం : శాంతినగర్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మాచిరెడ్డిపల్లిలో మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నాగారం : మండల పరిధిలోని శాంతినగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్.కమాల్ మాతృమూర్తి షేక్. హుస్సేన్‌బీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సుంకరి జనార్దన్ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10,000 ఆర్థికసాయం అందజేశారు. మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొదిల లింగయ్య, కన్నెబోయిన వెంకటభిక్షం, ఎల్మకంటి సోమన్న, కొండ మల్లేష్, పడిశాల నగేష్, షేక్ జానీ, గద్దల సైదులు, హిరు నాయక్, షేక్ హుస్సేన్, జేరిపోతుల సంపత్, పొదిల హనుమంతు, గద్దల యాదగిరి, మల్లెపాక ప్రవీణ్, పొదిల ప్రవీణ్, షేక్ సలీం, షేక్ జాను, జేరిపోతుల అబ్బయ్య, సుంకరి సందీప్, గద్దల రాజు, షేక్ లాల్‌సాబ్, షేక్ సైదులు, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మాచిరెడ్డిపల్లిలో మృతురాలి కుటుంబానికి..

మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాతి రాణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం యాదవరెడ్డి, కాశీ వెంకటేశ్వర్లు, పసుపులేటి వెంకట్‌రెడ్డి, ఎల్మకంటి సోమన్న, బోయిని లింగమల్లు, కడారి సోమయ్య, బండగొర్ల జనార్దన్, గుండు శ్రీను, అంబేద్కర్, ఖమ్మంపాటి శేఖర్, చిత్తలూరి వెంకన్న, మహేందర్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గోపాల్

నడిగూడెం : మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ సమావేశాన్ని ఆదివారం మండల అధ్యక్షుడు గుండు మహేందర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నడిగూడెం గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా పల్లపు గోపాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో గుండు శ్రీనివాస్, గడ్డం మల్లేష్, బాణాల నాగరాజు, చిల్లంచర్ల సత్యనారాయణ, ఆదిమళ్ల సురేష్‌కుమార్, పల్లపు శ్రీను, వల్లెపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలు

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిధిలోని దుబ్బతండా గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, హోమం నిర్వహించారు. అనంతరం బొడ్రాయికి ప్రత్యేక పూజలు జరిపారు. మహిళలు జలబిందెలతో తరలివచ్చి జలాభిషేకం చేశారు. సోమవారం బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించనున్నట్లు పురోహితులు తెలిపారు.



దుబ్బతండాలో పూజలు చేస్తున్న ప్రజలు



బొడ్రాయికి జలాభిషేకం చేస్తున్న మహిళలు

అర్వపల్లి ఆలయంలో దొంగలదోపు సేవ



అశ్వవాహనంపై కొలువుదీరిన స్వామి, అమ్మవార్లకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం దొంగలదోపు ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అంతకుముందు పూలంగి సేవ జరిపారు. కాగా ఈ సందర్భంగా చోర సంవాదం చేశారు. భక్తుల నుంచి తిరుమంగై ఆళ్వార్‌స్వామి ఆభరణాలను దొంగిలించి అన్నప్రసాద వితరణ చేసే కార్యక్రమాన్ని జరిపారు. అనంతరం సాయంత్రం వసంతోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పాలక వర్గం, సిబ్బంది, అర్చకులు రంగులు గుప్పుకున్నారు. అంతకుముందు పల్లకిలో తిరుమంగై ఆళ్వార్ స్వామిని ఆలయంలో ప్రదక్షిణలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, ఈఓ వై. శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి, బైరబోయిన మహరాజు, రామలింగయ్య, ధర్మకర్తలు అనిల్, కృష్ణమూర్తి, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గంగాభవాని జాతర



ఆత్మకూర్ (ఎస్) : జగదీష్‌రెడ్డిని సన్మానిస్తున్న యాదవులు

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని బొప్పారం గ్రామంలో గంగాభవాని జాతర కొనసాగుతోంది. ఆదివారం ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా యాదవులు జగదీష్‌రెడ్డికి ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఆయన వెంట సూర్యాపేట జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తూడి నర్సింహారావు, బొప్పారం యాదవ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

శివరాత్రి వేడుకలకు జగదీష్‌రెడ్డికి ఆహ్వానం

నాగారం : నాగారం మండల కేంద్రంలో ఈ నెల 26న జరిగే మహాశివరాత్రి వేడుకలకు హాజరుకావాలని కోరుతూ నాగారం శివాలయ కమిటీ సభ్యులు ఆదివారం సూర్యాపేటలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ సభ్యులు బొబ్బిలి లింగమల్లు, కన్నెబోయిన చిన్నఅంజయ్య, ఎల్క కృష్ణ, గంట నర్సయ్య, వేల్పుల మహేష్, చిప్పలపల్లి మల్లేష్, చిప్పలపల్లి చిరంజీవి, వెంకన్న, బద్దం వంశీరెడ్డి, కన్నెబోయిన మహేష్, మధు, కుంభం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



నాగారం : జగదీష్‌రెడ్డిని కలిసి శివరాత్రి వేడుకలకు ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఆదర్శ పాఠశాల ఆహ్వానిస్తోంది

- ఫిబ్రవరి 28వరకు ప్రవేశాల దరఖాస్తులకు గడువు
- ఏప్రిల్ 13వ తేదీన పరీక్ష



అనంతారం మోడల్ స్కూల్

తిరుమలగిరి, పెన్‌పహాడ్ : గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు కార్పొరేట్ తరహా అన్ని సౌకర్యాలతో ఇంగ్లిష్ మీడియంలో ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేసింది. ఈ పాఠశాలల్లో 2025–26 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశాలకు, 7, 8, 9, 10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి విద్యాశాఖ ప్రకటన జారీ చేసింది. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 28లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు. ఏప్రిల్ 13వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుంది. 6వ తరగతికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7వ తరగతి నుంచి 10 వరకు తరగతుల్లో చేరే వారికి మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు.

ప్రతిభ ఆధారంగా ఎంపిక..

6వ తరగతిలో వంద సీట్లకు 7, 8, 9, 10 తరగతుల్లో ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రవేశ పరీక్షలో ప్రతిభ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారు. ప్రతిభావంతులకు సీట్ల కేటాయింపు పారదర్శకంగా జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర వర్గాల విద్యార్థులకు ప్రాధాన్యత క్రమంలో సీట్లు కేటాయిస్తారు. స్థానికులకు ప్రాధాన్యం ఉంటుంది. దరఖాస్తు రుసుముగా ఓసీలు రూ.200, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ విద్యార్థులు రూ.125 చెల్లించాలి.

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



మోడల్ స్కూల్‌లో కార్పొరేట్ స్థాయి విద్య అందుతుంది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాం అందిస్తాం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్, అనంతారం

స్థానిక విద్యార్థులకు ప్రాధాన్యం



ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి నుంచి 10వ తరగతిలో ప్రవేశం కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. 6వ తరగతిలో 100సీట్లు, 7 నుంచి 10వ తరగతి వరకు ప్రతి తరగతిలో 10 చొప్పున ఖాళీలను భర్తీ చేస్తాం. స్థానిక విద్యార్థులకు మొదటి ప్రాధాన్యం కల్పిస్తాం. – కోడి లింగయ్య, ప్రిన్సిపాల్, అనాజిపురం

రూ.15లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం



సీసీ రోడ్డును పరిశీలిస్తున్న చైర్మన్ సురేందర్‌రెడ్డి

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామ పంచాయతీ పరిధిలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో రూ. 15లక్షలతో సీసీ రోడ్లు నిర్మించినట్లు జాజిరెడ్డిగూడెం ఉమ్మడి మండల పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి తెలిపారు. కొమ్మాలలో రూ. 10లక్షలు, మర్రిబావితండాలో రూ. 5లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆదివారం పరిశీలించారు. కొమ్మాల పల్లె దవాఖాన, దుర్గమ్మ గుడి వద్ద కొత్తగా సీసీ రోడ్ల నిర్మాణానికి మళ్లీ ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మందడి పూర్ణచంద్రారెడ్డి, కోమటిపల్లి మాజీ సర్పంచ్ జాల నర్సయ్య, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తుంగతుర్తిలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

తుంగతుర్తి : శ్రీ విద్యా భారతి పాఠశాల 2002–2003 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని పద్మశాలీ భవన్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 22ఏళ్ల తరువాత కలుసుకొని, తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు తమ, తమ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు బోధించిన ఉపాధ్యాయులను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సీహెచ్ కృష్ణయ్య, హెచ్‌ఎం మల్లయ్య, ఉపాధ్యాయులు ఎండీ నసీరుద్దీన్, తాళ్లపల్లి సోమన్న, గట్టు వెంకటేశ్వర్లు, బ్రహ్మాచారి, పూసపెళ్లి వెంకన్న, బుర్ర శ్రీనివాస్, అంబటి రమేష్, పూర్వ విద్యార్థులు కటకం సురేష్, కాసం నవీన్, శ్రీశైలం, దాసరి మమత, రాగి శ్రీలత, పురుషోత్తం, లావణ్య, అనిత, తాటికొండ చైతన్య, హేమలత, యశోద, శ్రీనివాస్, వెంకన్న, నరేందర్, రామాంజి, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు

నడిగూడెం : నడిగూడెం మండల పరిధిలోని రత్నవరంలో ఆదివారం బొడ్రాయి వద్ద మాఘమాసం కృష్ణపక్షం మూలా నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పసుపులేటి వినయ్‌వర్ధన్, రమా, భక్తులు పాల్గొన్నారు.

వ్యాధులను నిర్లక్ష్యం చేయొద్దు

కోదాడరూరల్ : కాలేయ సంబంధిత వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ మట్టా రాకేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్‌లో గల కేర్ డయాగ్నస్టిక్, స్కాన్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లివర్ పరీక్ష క్యాంపులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 120 మందికి రూ.6500విలువ చేసే వ్యాధి నిర్ధారణ, ఫైబ్రోస్కాన్, రక్త పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు, డయాగ్నస్టిక్ నిర్వాహకులు ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి కృషి

కోదాడరూరల్ : పట్టణంలో ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ, మండల స్థాయిల్లో ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి చురుకుగా పనిచేసే వారికి జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించనున్నట్లు తెలిపారు. త్వరలోనే నూతనంగా ఎన్నికైన కమిటీతో ప్రమాణస్వీకారం చేయించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో సంఘం పట్టణ అధ్యక్షుడు నారాయణరావు, చల్లా లక్ష్మీకాంత్, అశోక్, అనంత రాములు, రాజా తదితరులు పాల్గొన్నారు.